batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

26 ఆగస్టు 2026
బుధవారం





# అట్టహాసంగా ఎంపి అర్వింద్ ధర్మపురి పుట్టిన రోజు వేడుకలు









## ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

## పెద్ద ఎత్తున రక్త దానం చేసిన అనుచరులు అభిమానులు

## ఎడి పౌండేషన్ అధ్వర్యంలో చెక్‌ల పంపిణీ

02

నిజామాబాద్, బతుకమ్మ: హృద్రోగ భాధిత చిన్నారుల జీవనదాత, రైతు భాంధవుడు, యువ నేత,నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి 50వ పుట్టిన రోజు వేడుకలు అట్టహాసంగా జరిగాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎంపి అరవింద్ పుట్టినరోజు సంధర్భంగా మంగళవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రథమ పౌరుడు, గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా హాజర య్యారు. తన పుట్టిన రోజు వేడుకలతో పాటు అధికారిక కార్యక్రమాల కోసం విచ్చేసిన గవర్నర్ కు ఎంపి అర్వింద్ తో పాటు ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్య నారాయణ, పైడి రాకేష్ రెడ్డిలు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ తో పాటు పోలిస్ కమీషనర్ లు ప్రోటోకాల్ ప్రకారం గవర్నర్ కు స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా నగర శివారులోని పిహెచ్‌ఆర్ లో అర్వింద్ ధర్మ పురి అనుచరులు, అభిమానులు రక్త దానం చేశారు. ఈ సంధర్భంగా జూనియర్ రెడ్ క్రాస్ అధ్వర్యంలో గవర్నర్ కు స్వాగతం పలికారు. రక్తదానం చేసిన యువతను గవ ర్నర్ అభినంధించారు. ఈ సంధర్భంగా అరవింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పసిపిల్లల కుటుం బాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సంధర్భంగా ఎంపి అర్వింద్‌కు పుట్టిన రోజు శుబాకాంక్షలు తెలిపారు...

### అరవింద్ ధర్మపురి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం. . గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

ఆపదలో ఉన్న పేదలకు అండగా నిలుస్తున్న అరవింద్ ధర్మపురి ఫౌండేషన్ (ఎడిఎఫ్) సేవలు ప్రశంసనీయమని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. నిరుపేద చిన్నారుల వైద్యానికి ఆర్థిక సాయం అందించడం అబి నందనీయమని గవర్నర్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఫౌండేషన్ అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు. వసుధైవ కుటుంబం స్పూర్తితో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు.

# 'నషాకు నో.. జీవితానికి ఎస్' అనే నినాదం కావదు

### ప్రతి యువకుడి జీవిత సంకల్పంగా మారాలి

### యాంటీ డ్రగ్ అవగాహనలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

02






నిజామాబాద్, బతుకమ్మ: ' నశాకు నో.. జీవితానికి ఎస్' అనే నినాదం కేవలం నినాదంగా కాకుండా ప్రతి యువకుడి జీవిత సంకల్పంగా మారాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆకాంక్షించారు. నశ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మంగళవారం నిజామాబాద్ నగరంలోని భూమారెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో 'యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమానికి' గవర్నర్ శివ ప్రతాత్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.



యువత, విద్యార్థులు మత్తు పధార్థాలకు దూరం చేయ డంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే కీలక పాత్ర అన్నారు. పిల్లలతో తల్లిదం డ్రులు, ఉపాధ్యా యులు నిరంతరం సంభాషిస్తూ నమ్మకం, ఆప్యాయతతో వ్యవహ రించాలని గవర్నర్ సూచించారు.

### పిఎం.. ఎంపిల చొరవతో

# దశాబ్దాల పసుపు రైతుల కల నేరవేరింది

### పసుపు రైతులతో ముఖాముఖిలో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా



02



నిజామాబాద్, బతుకమ్మ:జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ఏర్పాటు కావడం ఈ ప్రాంత రైతుల చిరకాల ఆకాంక్ష. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక చొరవ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులతో ఇది సాకారం అయ్యిందని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. నిజామాబాద్‌లోని జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయంలో మంగళవారం పసుపు రైతులతో గవర్నర్ ముఖాముఖి నిర్వహించారు. రైతుల సమక్షంలో "సునహరి మిట్టి అభియాన్', మార్కెట్ అనుసంధాన కార్యక్రమాలను ప్రారంభించి, ఉత్తమ రైతు సంఘాలకు గవర్నర్ మెమంటో లు అందించి అభినందించారు.

### నాగారం డబుల్ బేడ్ రూం ఇళ్ల దుస్థితిపై

## మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆగ్రహం

నిజామాబాద్ సిటి, బతుకమ్మ :నిజామాబాద్ నగరంలోని నాగారం ప్రాంతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన 396 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా రెండు పడక గధుల ఇళ్ల దుస్థితిని పరిశీలించి, సమస్యలను చూసి ప్రభుత్వంపై, స్థానిక ఎమ్మెల్యేపై అగ్రహం వ్యక్తం చేశారు.



02

## వనమహోత్సవం.. మొక్కలు నాటిన ఎమ్మెల్యే పోచారం

### మొక్కలు నాటి.. సంరక్షించాలి

పర్యావరణ పరిరక్షణలో

ప్రతి ఒక్కరూ

భాగస్వాములు కావాలి.

మొక్కల సంరక్షణతోనే

వనమహోత్సవానికి

సార్థకత

03



### తగిలేపల్లిలో మాజీ సర్పంచ్

# దారుణ హత్య

### భూ వివాధంలో మాజీ సర్పంచ్‌ను

### హత్య చేసిన మాజీ ఎంపిటిసీ

రుద్రూర్ , బతుకమ్మ: నిజామాబాద్ జిల్లాలో మాజీ సర్పంచ్ దారుణ హత్యకు గురయ్యారు. పధవిలో ఉన్నప్పుడు ఆటవి శివారులో సాగుకోసం తయారు చేసిన భూమి పంపకాల వాటా విషయం అయన ప్రాణాల మీదకు తెచ్చింది.



04

# పిఎం.. ఎంపిల చొరవతో దశాబ్దాల పసుపు రైతుల కల నెరవేరింది







ఈ సందర్భంగా గవర్నర్ పసుపు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే రాష్ట్ర, దేశ సంక్షేమమని అన్నారు. పసుపు సాగులో ఆధునిక సాంకేతికత, సహజ వ్యవసాయ పద్ధతులు, ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తులు, బలమైన మార్కెట్ అనుసంధానంతో రైతుల ఆదాయాన్ని పెంచాలని గవర్నర్ పిలుపునిచ్చారు. నిజామాబాద్‌కు పసుపు సాగులో ప్రత్యేక గుర్తింపు ఉందని గవర్నర్ అన్నారు. సారవంతమైన నేలలు, రైతుల కష్టంతో ఈ ప్రాంతం దేశంలోని ప్రముఖ పసుపు ఉత్పత్తి కేంద్రంగా ఎదిగిందన్నారు. సాగును లాభదాయకంగా మార్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. పసుపు కేవలం వ్యవసాయ ఉత్పత్తి మాత్రమే కాదని.. భారతీయ సంస్కృతి, సంప్రదాయం, ఆయుర్వేదం, ఆధ్యాత్మికత, నిత్యజీవితంతో ముడిపడిన విలువైన సంపద అని గవర్నర్ పేర్కొన్నారు. భారతదేశ వ్యవసాయ వారసత్వానికి పసుపు ప్రతీకగా నిలుస్తోందన్నారు. భారత్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారుగా కొనసాగించడంతో పాటు.. పసుపు ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి ప్రపంచ కేంద్రంగా అభివృద్ధి చేయడమే జాతీయ పసుపు బోర్డు లక్ష్యమని గవర్నర్ అన్నారు. పసుపు పండించే రైతుకు కష్టానికి తగిన గిట్టుబాటు ధర లభించడంతో పాటు.. అంతర్జాతీయ మార్కెట్‌లో భారత పసుపుకు ప్రత్యేక గుర్తింపు లభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.రైతులకు నాణ్యత పెంపు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటకోత అనంతర నిర్వహణపై శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. బాయిలర్లు, పాలిషర్లు, చిన్నతరహా ప్రాసెసింగ్ యూనిట్లు రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు విలువ ఆధారిత ఉత్పత్తుల దిశగా దోహదపడతాయని తెలిపారు. సహజ వ్యవసాయం, ఎగుమతుల ప్రోత్సాహానికి దోహదపడే దూరదృష్టితో 'సునహరీ మిట్టీ అభియాన్' కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రసాయన ఎరువులు, ఇతర ఇన్‌పుట్లపై ఆధారపడటాన్ని తగ్గించడం ద్వారా నేల సారాన్ని కాపాడటంతో పాటు.. పర్యావరణ పరిరక్షణ, సాగు వ్యయాన్ని తగ్గించేందుకు సహజ వ్యవసాయం తోడ్పడుతుందని అన్నారు.మార్కెట్ అనుసంధాన కార్యక్రమాలు రైతులను నేరుగా దేశంలోని ప్రముఖ ఎగుమతిదారులతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తాయని గవర్నర్ అన్నారు. మార్కెట్ అవసరాలు, నాణ్యతా ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు.. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. రైతులు, శాస్త్రవేత్తలు, ఎగుమతిదారులు, పరిశ్రమలు, ప్రభుత్వాలు సమష్టిగా పనిచేస్తే భారత పసుపును ఆసియా, యూరప్, అమెరికా మార్కెట్లలో మరింత బలోపేతం చేయవచ్చని గవర్నర్ అన్నారు. "అన్నదాత సుఖీభవ" స్ఫూర్తితో రైతు సంపన్నుడిగా, నేల ఆరోగ్యంగా, ప్రపంచ మార్కెట్‌లో భారత్ అగ్రగామిగా నిలిచే వ్యవసాయ వ్యవస్థను నిర్మించాలి అని గవర్నర్ ఆకాంక్షించారు.

ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ... ఈ ప్రాంత పసుపు రైతుల నాలుగు దశాబ్దాల కలను నిజామాబాద్ కేంద్రంగా జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుతో కేంద్ర ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. బోర్డు ఏర్పాటు తో పసుపు రైతులకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూరుతుం దన్నారు. పసుపు క్వింటాలు ఇచ్చే రేటు గతం కంటే పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, నగర మేయర్ ఉమారాణి,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పి. రాకేష్ రెడ్డి, జాతీయ పసుపు బోర్డు కార్యదర్శి శ్రీమతి భవానీ, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, పసుపు రైతులు పాల్గొన్నారు.






# అట్టహాసంగా ఎంపి అర్వింద్ ధర్మపురి పుట్టిన రోజు వేడుకలు

లబ్ధిదారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలతో అనుసంధానం చేయాలని ఫౌండేషన్‌కు సూచించారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమలు,?ప్రజలు సమష్టిగా పనిచేస్తే అభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి చేరుతాయని అన్నారు. ఈ సందర్భంగా అరవింద్ ధర్మపురి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ధర్మపురి అరవింద్‌ను గవర్నర్ అభినందించారు.ఎంపీ ధర్మపురి అరవింద్ కుమార్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను వివరించారు. పసిపిల్లల కుటుంబాలకు ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమానికి హాజరైనందుకు గవర్నర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# 'నషాకు నో.. జీవితానికి ఎస్' అనే నినాదం కావదు

హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా తాను పనిచేసిన సమయంలో నశా వ్యతిరేక కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని స్వయంగా చూశానని తెలిపారు. యువత, కుటుంబాలు, విద్యాసంస్థలు, స్థానిక సమాజం కలసికట్టుగా పనిచేస్తే సామాజిక సమస్యలను సమర్థంగా ఎదుర్కోవచ్చన్నారు. మాదకద్రవ్యాల ప్రభావానికి యువత దూరంగా ఉండి, విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, నవకల్పన, దేశసేవ వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 'నశాముక్త భారత్ అభియాన్' విస్తృత ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంటోందన్నారు. మాదకద్రవ్యాలపై చట్టపరమైన చర్యలతోపాటు యువతలో అవగాహన, చైతన్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం కూడా ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ఈగల్ కార్యక్రమంతోపాటు పోలీసుశాఖ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలు, ప్రహరీ క్లబ్‌ల ఏర్పాటు ద్వారా విద్యార్థులను చైతన్యవంతం చేయడం మంచి ప్రయత్నమని అన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో మాదక, హానికర పదార్థాల లభ్యతను నియంత్రించడంతో పాటు చికిత్స, కౌన్సెలింగ్, పునరావాస సేవలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. నశాముక్త సమాజం కోసం పోలీసు, యంత్రాంగం, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని గవర్నర్ సూచించారు. "యువతలోని శక్తి, ప్రతిభ, కలలే దేశానికి అతిపెద్ద సంపద వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాలకు బలి చేయొద్దు" అని గవర్నర్ విద్యార్థులకు సూచించారు. స్వామి వివేకానంద పిలుపైన 'లేచి నిలబడండి.. మేల్కొనండి.. లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి' అనే సందేశాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఇనుప కండరాలు, ఉక్కులాంటి నరాలు, వజ్రంలాంటి సంకల్పం కలిగిన యువత దేశానికి అవసరమన్నారు. అటువంటి అంకితభావం కలిగిన కొద్దిమంది యువకులు కూడా




దేశంలో, ప్రపంచంలో గొప్ప మార్పు తీసుకురాగలరని పేర్కొన్నారు. ఆసక్తి, క్షణిక ఆకర్షణ కారణంగా యువత జీవితం తప్పుదారి పట్టే అవకాశం ఉందని గవర్నర్ హెచ్చరించారు. ప్రతి యువకుడు విచక్షణ, ఆత్మనియంత్రణను జీవితానికి మార్గదర్శకంగా చేసుకోవాలని సూచించారు. మిత్రుల్లో ఎవరైనా నశా వైపు వెళ్తున్నట్లు గుర్తిస్తే వారిని ఒంటరిగా వదిలేయకుండా మార్గదర్శనంతో సరైన దారిలోకి తీసుకురావాలని అన్నారు.

యువత.. విద్యార్థులు మత్తు పధార్థాలకు దూరంగా ఉండాలి... ఎంపీ ధర్మపురి అరవింద్..

నషా తో సర్వం వినాశన మే అని పేర్కొంటూ యువత , విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి అన్నారు. అంతకుముందు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లక్ష మంది సంతకాలు చేసిన యాంటీ డ్రగ్ అవేర్నెస్ ఫ్లెక్సీ నీ ఆవిష్కరించారు. విద్యార్థులు, యువకులతో నషా ముక్త్ ప్రతిజ్ఞ చేయించారు. నషా ముక్త్ భారత్ కింద నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థులకు గవర్నర్ మెమెంటో లు అందించి అభినందించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువకులు హాజరయ్యారు.గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం దాన కిషోర్, నగర మేయర్ ఉమారాణి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పి. రాకేష్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య లు పాల్గొన్నారు.

### నాగారం డబుల్ బేడ్ రూం ఇళ్ల దుస్థితిపై

# మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆగ్రహం

బీఆర్ఎస్ హయాంలో నాగారం ప్రాంతంలో 396 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అన్ని హంగులతో నిర్మించడం జరిగిందని తెలిపారు. ఇళ్ల నిర్మాణంతో పాటు సిసి రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ ట్యాంక్, విద్యుత్ సదుపాయం, ఓపెన్ జిమ్, పార్కు కోసం స్థలం వంటి మౌలిక వసతులన్నింటినీ పూర్తి చేశామని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కూడా పూర్తయిందని, అయితే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇళ్ల పంపిణీ నిలిచిపోయిందని తెలిపారు.



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు గడిచిన తర్వాత, రెండు రోజుల క్రితం హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిజామాబాద్‌కు వచ్చినప్పటికీ నాగారంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సందర్శించలేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లుగా చిత్రీకరిస్తూ, రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో కేవలం పది మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేసి కార్యక్రమాన్ని ముగించారని ఆరోపించారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికే అనేక ఇళ్లలో తలుపులు, కిటికీలు, దర్వాజాలు, ప్లంబింగ్ సామగ్రి, విద్యుత్ వైర్లు తదితరాలు ధ్వంసమయ్యాయని తెలిపారు. కనీసం అవసరమైన మరమ్మతులు కూడా చేపట్టకుండా లబ్ధిదారులకు ఇళ్లను అందజేయడం వల్ల అవి ప్రస్తుతం నివాసయోగ్యం కాని పరిస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి ధ్వంసమైన తలుపులు, కిటికీలు, ప్లంబింగ్, విద్యుత్ తదితర సదుపాయాలను పునరుద్ధరించి, ఇళ్లను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి నివాసయోగ్యంగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, సిర్ప రాజు మాజీ నుడా చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి,సత్యప్రకాశ్,సుజిత్, ప్యాట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్‌లో ఘనంగా వనమహోత్సవం

### మొక్కలు నాటి సంరక్షించాలి.

### సర్పంచ్ ధర్మ తేజ, ఎంపీడీవో శ్రీనిధి.

బాన్సువాడ బతుకమ్మ : కామారెడ్డి జిల్లా బీర్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వనమహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మ తేజ, ఎంపీడీవో శ్రీనిధి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణ, చెట్ల పెంపకంపై ప్రజల్లో అవగాహన కల్పించడమే వనమహోత్సవం ప్రధాన ఉద్దేశమన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని నిరంతరం సంరక్షించి పెద్ద చెట్లుగా పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.చెట్లు ఆక్సిజన్‌ను అందించడంతో పాటు కార్బన్‌డైఆక్సైడ్‌ను గ్రహించి పర్యావరణ సమతుల్యతను కాపాడుతాయని తెలిపారు. వర్షపాతం, భూగర్భ జలాల సంరక్షణలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మోహన్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల, వైస్ చైర్మన్ రాములు, ఎంపీవో మెహబూబ్, ఉపసర్పంచ్ పరమేష్, బసవరాజు పటేల్, ఆత్మ కమిటీ సభ్యుడు శంకర్, వార్డు సభ్యులు, నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..



# వనమహోత్సవం.. మొక్కలు నాటిన ఎమ్మెల్యే పోచారం.





### మొక్కలు నాటి.. సంరక్షించాలి

### పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### మొక్కల సంరక్షణతోనే వనమహోత్సవానికి సార్థకత

బాన్సువాడ బతుకమ్మ : పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.వనమహోత్సవంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో ఎక్సైజ్ శాఖ, గౌడ సంఘం ఆధ్వర్యంలో గీత కార్మికులు మొక్కలు నాటారు. అనంతరం బాన్సువాడ మండలం బోర్లం క్యాంపులోని గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్ మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు, చెట్లను విచ్చలవిడిగా నరికివేయడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందన్నారు. చెట్ల సంఖ్య తగ్గడంతో భూగర్భ జలాలు అడుగంటడంతో పాటు వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. వనమహోత్సవం లక్ష్యం మొక్కలు నాటడంతో పూర్తికాదని, వాటిని క్రమం తప్పకుండా సంరక్షించి పెద్దవిగా పెంచినప్పుడే కార్యక్రమానికి సార్థకత చేకూరుతుందని అన్నారు. విద్యార్థులు మొక్కల ప్రాధాన్యతను తెలుసుకుని తమ ఇళ్లలో, పాఠశాలలు, హాస్టళ్లలో మొక్కలు నాటేలా ముందుకు రావాలని కోరారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాసుల విజయ బాలరాజ్,ఆర్డీవో రవీందర్ రెడ్డి,ఎక్సైవో సునీతా, ఎఫ్ఆర్వో హబీబ్, డిఎల్పివో ప్రసాద్,ఎంపీడీఓ ఆనంద్, ఎంఆర్వో రాజా నరేందర్ గౌడ్, జిల్లా నోడల్ అధికారి సలాం, ప్రిన్సిపాల్ శారదా,ప్రజా ప్రతినిధులు మోహన్ నాయక్, గురువు వినయ్ కుమార్ ,నార్ల సురేష్,నార్ల రవీందర్, గోపాల్ రెడ్డి,బాబా,కౌన్సిలర్లు ,కోఆప్షన్ సభ్యులతో పాటు హాస్టల్ విద్యార్థినులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీలకు వాహనదారులు సహకరించాలి

ప్రజల భద్రత కోసమే తనిఖీలు.

పత్రాలు వెంట ఉంచుకోవాలి.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.

మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) ప్రదీప్ కుమార్.





బాన్సువాడ బతుకమ్మ : రహదారి భద్రతను మెరుగుపరచడం, ప్రమాదాల నివారణే లక్ష్యంగా రవాణా, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాహన తనిఖీలకు వాహనదారులు పూర్తిస్థాయిలో సహకరించాలని కామారెడ్డి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) ప్రదీప్ కుమార్ కోరారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో ఈ మేరకు సూచించారు.వాహన తనిఖీలు ప్రజలను ఇబ్బందులకు గురిచేయడానికి కాదని, ప్రతి పౌరుడి ప్రాణాలను రక్షించడమే ప్రధాన ఉద్దేశమని ఎంవీఐ తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలను అరికట్టేందుకు తనిఖీలు కీలకమన్నారు.వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్, పీయూసీ తదితర చెల్లుబాటు అయ్యే వాహన పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. ఓవర్‌లోడింగ్, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, అతివేగం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తనిఖీల సమయంలో అధికారులు అడిగిన పత్రాలను చూపించి అధికారులకు సహకరించాలని ప్రదీప్ కుమార్ కోరారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి సురక్షిత ప్రయాణం సాగించాలని ఆయన సూచించారు.

# ఇందిరమ్మ ఇళ్ళ పురోగతి, డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపుపై కలెక్టర్ సమీక్ష

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల పురోగతి, రెండు పడక గదుల కేటాయింపుపై కలెక్టర్ భవేష్ మిశ్రా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్ష జరిపారు. వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. మొదటి విడతలో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి సత్వరమే గృహ ప్రవేశాలు జరిగేలా చొరవ చూపాలన్నారు. రెండు పడక గదుల ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించడం జరుగుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఇంకనూ అర్హుల జాబితాను ఖరారు చేయని ఆయా మండలాల అధికారులు తక్షణమే లాటరీ విధానం ద్వారా లబ్దిదారుల ను ఎంపిక చేసి జాబితా రూపొందించా లని, పారదర్శకంగా ఈ ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని చోట్ల డబుల్ బెడ్ రూమ్ ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం, ప్రస్తుత పరిస్థితి, మిగిలి ఉన్న పనులు, అవసరమైన మరమ్మతులకు సంబంధించిన వివరాల గురించి కలెక్టర్ మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. కేటాయింపులకు సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి వచ్చేలా చూడాలన్నారు. విద్యుత్, నీటి సరఫరా, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించిన తర్వాత ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందుగానే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీ.ఆర్.ఓ గీత, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయ కుమారి, హౌసింగ్ డీ.ఈ లు గంగాధర్, రాజ్యలక్ష్మి, ఎ.ఈ నివర్తి, అన్ని మండలాల తహసీల్దార్ లు, హౌసింగ్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.





### వనమహోత్సవం సందర్భంగా

## పూల మొక్కల పంపిణీ చేస్తున్న సర్పంచ్

బతుకమ్మ భిక్కనూరు: మండలంలోని సిద్ధరామేశ్వర నగర్ గ్రామంలోవనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటి ఇంటింటి కి మొక్కలను పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ జనగామ రాణి మాట్లాడుతూ పచ్చదనం-పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్క నాటి సంరక్షించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గ్రామంలో పచ్చదనం పెంచడంతోపాటు అందంగా తీర్చిదిద్దేందుకుగులాబీ,బంతి,మల్లె, మందారం వంటి 200 పూల మొక్కలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ అఖిల ఉపసర్పంచ్ రాజు వార్డ్ మెంబర్లు పవన్, సవిత, మౌనిక, చంద్రకళ,శీను గ్రామస్తులు ఉన్నారు.



# సీఎంఆర్ ఎగవేతలో పిట్లం మాజీ ఎంపీపీ రజనీకాంత్ రెడ్డి రిమాండు కు తరలింపు

పిట్లం, బతుకమ్మ, :కామారెడ్డి జిల్లాలో సిఎంఆర్( కస్టం మిల్లింగ్ రైస్) ఎగవేతపై అధికార యంత్రాంగం సిరియస్ గా ఉంది. ఇటీవల విజిలెన్స్ తనిఖీలలో సీఎంఆర్ ను ఎఫ్ సిఐకి అప్పగించడంలో విఫలమైన ఎగవేత దారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా పిట్లం మండలంలోని భాగ్యశ్రీ రైస్ మిల్లు యజమాని, మాజీ ఎంపిపి రజనీకాంత్ రెడ్డి గతంలో ప్రభుత్వం ఇచ్చిన సీఎంఆర్ ధాన్యాన్ని నూర్పిడి చేసి తిరిగి బియ్యం అప్పగించలేదు. గతంలో నోటీసులు ఇచ్చిన రికవరీ కాకపోవడంతో సుమారు రూ. 60 లక్షల ధాన్యం స్వాహా చేసినట్లు తేలటంతో సివిల్ సప్లై జిల్లా అధికారి శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సోమవారం బాన్సువాడ రూరల్ సిఐ తిరుపయ్య, ఎస్ఐ ఆంజనేయులు, డిటి సురేష్ పంచనామా నిర్వహించారు. సిఎంఆర్ ఏగవేతలో రైస్ మిల్ యజమాని పిట్లం మాజీ ఎంపీపీ రజనీకాంత్ రెడ్డి ని బాన్స్వాడ రూరల్ సిఐ తిరుపయ్య అరెస్ట్ చేసి జ్యూడిషియల్ రిమాండ్ కి పంపించినట్లు తెలిపారు.





## బీర్కూర్ పిహెచ్సిలో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం.

### రూ.3 లక్షలతో నిర్మాణ పనులకు భూమిపూజ.

### స్వచ్ఛభారత్, గ్రామపంచాయతీ నిధులతో పనులు.



బాన్సువాడ బతుకమ్మ : కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి సర్పంచ్ అరిగే ధర్మతేజ, ఎంపీడీవో శ్రీనిధి మంగళవారం భూమిపూజ నిర్వహించారు. స్వచ్ఛభారత్, గ్రామపంచాయతీ ఉమ్మడి నిధులతో ఈ నిర్మాణాన్ని చేపట్టనున్నారు.20 అడుగుల పొడవు, 12 అడుగుల వెడల్పుతో నిర్మించనున్న సామూహిక మరుగుదొడ్లకు మొత్తం రూ.3 లక్షలు కేటాయించారు.ఇందులో స్వచ్ఛభారత్ నిధుల నుంచి రూ.2.10 లక్షలు, గ్రామపంచాయతీ నిధుల నుంచి రూ.90 వేలును వెచ్చించనున్నారు. ప్రజలకు, ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి మరింత సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఎంపీవో మెహబూబ్, ఉపసర్పంచ్ పరమేష్, పంచాయతీ కార్యదర్శి గంగారం, జూనియర్ అసిస్టెంట్ హనుమంతరావు, వార్డు సభ్యులు రాహుల్, బసవరాజ్, రఘు, శంకర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ ఉద్యమాల పెద్ద దిక్కు సారంపల్లి మల్లారెడ్డికి ఉద్యమ జోహార్లు

### ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : రైతాంగ ఉద్యమ నేత అఖిల భారత రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి మరణం రైతంగ ఉద్యమాలకు తీరనిలోటని ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. మంగళవారం ఎన్ఆర్ భవన్ లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ కామ్రేడ్ మల్లారెడ్డి ప్రత్యేకత రైతాంగ సమస్యల పరిష్కారానికి జెండాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఐక్య ఉద్యమాలు చేయాలనే దృఢ సంకల్పం కలిగిన ఉద్యమకారుడని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సాగు, తాగునీటి అవసరాలను తీర్చాలని, విద్యుత్ ప్రవేటికరణ వ్యతిరేకంగా సాగిన ఐక్య ఉద్యమంలో తన పాత్ర మరువలేనిదన్నారు. ఈ జిల్లాలో కూడా ఎన్ఎస్ఎఫ్ భూములను ప్లాంటేషన్ కార్మికులకు, భూములేని పేదలకు పంచాలని రైతు ఆత్మహత్య నివారణ కొరకు మార్కెట్లో దళారీల దోపిడీ వ్యతిరేకిస్తూ జరిగిన పోరాటంలో ఈ జిల్లా పర్యటనలో ముందు వరుసలో ఉన్నారని భూమయ్య అన్నారు. ఢిల్లీ కేంద్రంగా ఏర్పడిన సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుల్లోనూ తన వయసుని మరిచి యువకుడి మాదిరిగా ఆలోచనలే కాకుండా ప్రత్యక్ష పాత్రను కూడా పోషించిన రైతాంగ ఉద్యమాల పెద్దదిక్కు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆకుల పాపయ్య, రైతు నాయకులు చైర్మన్ అగ్గు చిన్నయ్య,కొట్టే గంగాధర్, బ్రహ్మయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి :ఎస్సై అనిల్

బతుకమ్మ భిక్కనూర్:సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని, ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని భిక్కనూర్ ఎస్సై అనిల్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని ప్రధాన కూడళ్లు, పాఠశాలలు, దేవాలయాలు, బ్యాంకుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీనివల్ల దొంగతనాలు, గొడవలు, రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంతో పాటు నిందితులను సులభంగా గుర్తించవచ్చని చెప్పారు.గ్రామ ప్రజలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు సహకరించి సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. ప్రతి గ్రామంలో గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పోలీస్ శాఖ తరపున సాంకేతిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.



# తగిలేపల్లిలో మాజీ సర్పంచ్ దారుణ హత్య

### భూ వివాధంలో మాజీ సర్పంచ్‌ను హత్య చేసిన మాజీ ఎంపిటిసీ







రుద్రూర్ , బతుకమ్మ: నిజామాబాద్ జిల్లాలో మాజీ సర్పంచ్ దారుణ హత్యకు గురయ్యారు. పధవిలో ఉన్నప్పుడు ఆటవి శివారులో సాగుకోసం తయారు చేసిన భూమి పంపకాల వాటా విషయం అయన ప్రాణాల మీదకు తెచ్చింది. మాజీ సర్పంచ్ ను మాజీ ఎంపిటిసి హత్య చేసి పొలిస్ స్టేషన్ లో లోంగిపోయాడు..వర్ని మండలం తగిలేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మైసం వెంకటేష్ దారుణ హత్యకు గురయ్యాడు. సీఐ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. వర్ని మండలంలోని తగిలేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మైసం వెంకటేష్ అలియస్ వెంకన్న(55)కు అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బక్క నారాయణకు భూ వివాదం ఉంది. ఈ వివాధంలోనే సోమవారం ప్రజావాణిలో పిర్యాదు చేసినట్లు తెలిసింది. రాత్రి పాత కక్ష్యలను మనసులో పెట్టుకుని పొలం ప్రక్కన ఉన్న మాజీ ఎంపిటీసి నారాయణ, మాజీ సర్పంచ్ వెంకటేష్ ను తగిలేపల్లి గ్రామ శివారులో పదునైన ఆయుధంతో హత్య చేసినట్లు తెలిపారు. మంగళవారం ఉధయం ఘటన స్థలానికి చెరుకున్న పోలిసులు హత్య జరిగిన తీరును పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం పంచనామ నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సిఐ తెలిపారు.గ్రామంలో ఉద్రిక్తతలు తగ్గించడానికి పికేటింగ్ ఎర్పాటు చేశారు.

# ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి విశేష స్పందన

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుట్టలోని మెడికవర్ హాస్పిటల్ నందు మంగళవారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో పురుషులకు పీఎస్ఏ పరీక్ష, మహిళలకు మ్యామోగ్రామ్, పాప్ స్మియర్ పరీక్షలు, అలాగే వైద్యుల సంప్రదింపులు ఉచితంగా అందించారు. క్యాన్సర్‌కు సంబంధించిన అనుమానాలు, లక్షణాలు ఉన్నవారికి వైద్యులు అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి చందర్ సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ మాట్లాడుతూ?క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే చికిత్స ఫలితాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్నప్పటికీ వయస్సు, కుటుంబ చరిత్ర, ఇతర ప్రమాద కారకాలను బట్టి క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవడం ఎంతో ముఖ్యమని సూచించారు. డాక్టర్ అన్వేష్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ మాట్లాడుతూ మహిళలు రొమ్ము క్యాన్సర్??గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌పై నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత వ్యవధుల్లో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలనీ సూచించారు. పురుషులు కూడా ప్రోస్టేట్ క్యాన్సర్‌కు సంబంధించిన ప్రమాదాలను గుర్తించి అవసరమైన సమయంలో పీఎస్ఏ వంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంచడంతో పాటు, ముందస్తు గుర్తింపు ప్రాముఖ్యతను వివరించడమే ఇలాంటి ఆరోగ్య శిబిరాల ప్రధాన లక్ష్యమని మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు డాక్టర్ వర్ష మెడికల్ ఆంకాలజిస్ట్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో క్యాన్సర్ ఇనిస్ట్యూట్ హైదరాబాద్ మార్కెటింగ్ మేనేజర్ దినేష్ పాల్గొన్నారు? ఈ శిబిరంలో సుమారు 150 మంది క్యాన్సర్ పరీక్షలు చేసుకున్నారు.



# అందరికీ ఓటు హక్కు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది

### రాష్ట్ర ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : అందరికీ ఓటు హక్కు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, ప్రజాపాలన జరగాలన్నది కాంగ్రెస్ లక్ష్యమని రాష్ట్ర ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్,నిజామాబాద్ అర్బన్,రూరల్ సార్ కోఆర్డినేటర్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ భవన్ నిజామాబాద్ కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ సర్ ఫేస్ -2 సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ సోషల్ మీడియాలో అబద్దపు మాటలతో అధికారంలోకి వచ్చారన్నారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా నడుస్తున్న పార్టీ బీజేపీ అని, సెక్యులరిజాన్ని కాపాడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని బీజేపీ దేశాన్ని విభజించి పాలిస్తున్నారన్నారు. సర్ అనేది ప్రజల ఓటును రక్షించడం కోసమే అని నిజామాబాద్ లో 85 వేల ఓట్లు తక్కువ కనబడుతున్నాయన్నారు. వాటి కొరకు బాధ్యతగా పనిచేయడానికి నన్ను పంపారన్నారు. 27న అందరూ కార్పొరేటర్లు, సూపర్ వైజర్లు అందరూ బూత్ స్థాయిలో కూర్చోవాలన్నారు. నేను కూడా మీతో పాటు ఉంటానని?ఎవరు అయినా అత్యవసర పనులు ఉంటే ఇంకొకరిని నియమించాలన్నారు. నిజామాబాద్ నాయకులు చాలా బాగా పనిచేశారని అన్నారు. బీజేపీ కక్ష్య పూరితంగా మైనారిటీ ఓట్లను తీసివేసే ప్రయత్నం చేస్తున్నారని, కావున మనమందరం కలిసి పని చేయాలన్నారు. ఓటు హక్కు కోల్పోతే ఎన్నో ఇబ్బందులు ఉంటాయని కావున ఓట్లు పోకుండా చూడాల న్నారు. ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతి బూత్ కు ఒక ఏజెంట్ ను నియమించాల న్నారు. రాహుల్ గాంధీ దేశ రక్షకునిగా దేశాన్ని రక్షించడానికి కోట్లాడుతు న్నారన్నారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ చాలా మంది వృత్తిరీత్యా వలస వెళ్ళారని కాబట్టి ఓట్లు వేర్వేరు స్థానాల్లో వచ్చాయని వాటిని అందరూ కలిసి పరిష్కరించాలన్నారు.నోటీసులు వచ్చిన వారు వాటికి 11 పత్రాలలో ఏదైనా దానితో రీప్లే ఇవ్వాలని, 27వ తేదీన నిర్వహించే గ్రామ సభలలో పాల్గొని పరిష్కరించుకోవాలని ఇంకో 20 రోజులు అందరం కష్టపడితే సర్ పూర్తి అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హాందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, మాజీ డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నూడ చైర్మన్ కేశ వేణు, డిసిప్లినరీ కమిటీ సభ్యులు రామకృష్ణ, జావీద్ అక్రమ్, ఏఐసీసీ కొ ఆర్డినేటర్ గన్ రాజ్, విపుల్ గౌడ్, సంతోష్, సాయి బాబా గౌడ్, రత్నాకర్ గౌడ్, కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జి లు, సర్ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నోటీసులు అందాయా..? పత్రాలు సమర్పించండి.

### నిర్ణీత తేదీ, సమయంలో సంబంధిత వివరాలు అందజేయాలి

బాన్సువాడ బతుకమ్మ : ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ( ఎస్ఐఆర్ ) ప్రక్రియలో భాగంగా సంబంధిత ఓటర్లకు నోటీసుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. నోటీసులు అందుకున్న ఓటర్లు, అందులో పేర్కొన్న షెడ్యూల్ తేదీ, సమయానికి అవసరమైన వివరాలు, సంబంధిత పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలని బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ గోవు గంగాధర్ సూచించారు.నిర్ణీత తేదీన అవసరమైన వివరాలు లేదా పత్రాలు సమర్పించకపోతే ఓటర్ల వివరాల పరిశీలన ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు ప్రత్యేక శ్రద్ధ వహించి సంబంధిత బీఎల్ఓ లేదా వార్డు అధికారిని సంప్రదించాలని సూచించారు.నోటీసులో పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం బాన్సువాడ మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో అవసరమైన పత్రాలు, వివరాలను సమర్పించాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో లభిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.



# వన మహోత్సవానికి గురుకుల విద్యార్థినులతో పనులా..!

### ప్రజా ప్రతినిధులు, అధికారుల కండ్లలేదుటే చోటు చేసుకున్న ఘటన...

### ఆరు నెలల క్రితం ఇదే ఘటనలో విద్యార్థిని మృతి ఘటన మరిచారా.



బాన్సువాడ బతుకమ్మ : ప్రభుత్వం ఒకవైపు గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు విద్యార్థినీలు కార్పొరేటర్ స్థాయిలో విద్యతో పాటు అన్ని సౌకర్యాలను కల్పిస్తూ పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించడం జరిగింది. కేవలం విద్యార్థినీలకు పాఠాలు బోధించి ఉన్నతమైన లక్ష్యాలను సాధించేందుకు కోసం ఉపాధ్యాయులు కృషి చేయాల్సి ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో గురుకుల పాఠశాలలో విద్యార్థులతో పనులు చేయిస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా విద్యార్థులతో కుర్చీలు మోయించిన ఘటన కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బోర్లం బాలికల గురుకుల పాఠశాలలో వెలుగులోకి రావడం చర్చనీయాంశంగా మారింది. చదువుకోవాల్సిన విద్యార్థులను పాఠశాల నిర్వహణ పనులకు వినియోగించడంపై తల్లిదండ్రులు, విద్యార్థుల సంక్షేమాన్ని కోరుకునే వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వన మహోత్సవం కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరైన సమయంలోనే విద్యార్థినులతో కుర్చీలు, ఇతర సామగ్రి తరలించే పనులు విద్యార్థినిలతో చేపిస్తున్న పట్టించుకోరా అంటూ విద్యార్థుల భద్రతపై పాఠశాల యాజమాన్యం ఎంతవరకు శ్రద్ధ చూపుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చదువుకోవాల్సిన విద్యార్థులతో శారీరక శ్రమ ఎందుకు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి భద్రతను కాపాడాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఉంది. పాఠశాలలో అవసరమైన పనులను సిబ్బందితో చేయించాల్సి ఉండగా.. విద్యార్థులతోనే కుర్చీలు, సామగ్రి మోయించడం ఎంతవరకు సమంజసమని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు

### ఆరు నెలల క్రితం ఇదే ఘటనలో విద్యార్థిని మృతి...

ఇదే పాఠశాలలో సుమారు ఆరు నెలల క్రితం కుర్చీలు మోసే ఘటనలో ఓ విద్యార్థిని మృతి చెంది, పలువురు విద్యార్థినిలకు గాయాలైన విషయం తెలిసిందే. బాధ్యులైన పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకున్న ఘటన అప్పట్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తి ఘటన మరిచారా అనే పలువురు ప్రశ్నిస్తున్నారు. తాజాగా మరోసారి విద్యార్థినులతో కుర్చీలు మోయించడం చర్చనీయాంశంగా మారింది. ఆరు నెలలు గడవకముందే మరోసారి విద్యార్థినీలతో పనులు చేయించడం పట్ల పలు విమర్శలు తావిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు పలువురు విద్యావంతులు మేధావులు డిమాండ్ చేస్తున్నారు.

## పేదలకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయం

అరె రవీందర్



భీమ్ గల్, బతుకమ్మ :ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆరవింద్ ధర్మపురి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ఆదుకొంటున్న ఎం. పీ అర్వింద్ అభినందనీయులని మండల బీజేపీ ప్రెసిడెంట్ అరె రవీందర్ అన్నారు. మంగళవారం అర్వింద్ పుట్టిన రోజున మండలంలోని పురానిపేట్ కు చెందిన కొండ గంగాధర్ గౌడ్, చెంగల్ కు చెందిన మోతె సంతోష్ రెడ్డి కి, ముచ్కూర్ కు చెందిన కట్టాజీ శ్రీధర్లకు ఏ డీ ఎఫ్ ద్వారా ఆయన అందించిన ఆర్థిక సహాయపు చెక్కులను నేషనల్ టార్మరిక్ బోర్డు ప్రెసిడెంట్ పల్లె గంగరెడ్డి, బీజేపీ స్టేట్ సెక్రటరీ గోపిడి స్రవంతి రెడ్డిల చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ పేదలకు ఆర్థిక సహాయంతో పాటు ఎందరో పేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు అత్యవసర వైద్య సేవలను అందించారన్నారు. పార్టీ కార్యకర్తలకు సహితం ఇల్లు నిర్మాణం, వివాహది శుభాకార్యాలకు, అనుకోని ఆపద సమయాల్లో ఆర్థిక సహాయాన్ని అందిస్తూ అండగా నిలుస్తున్నాడని అన్నారు.

## బాసర జోన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ అసోసియేషన్ బాధ్యులకు సత్కారం



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ:బాసర జోన్ (సిడి2) ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ అసోసియేషన్ నూతన కమిటీ బాధ్యులకు ఆత్మీయ సన్మాన జరిగింది. మంగళవారం నిజామాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో విశేష వాతావరణంలో బాసర జోన్ (సిడి 2) పరిధిలో ఇటీవల నూతనంగా ఎన్నికైన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ అసోసియేషన్ చైర్మన్ కైలాస్ పవార్, వైస్ చైర్మన్ లింబాద్రి, కోశాధికారి చల్లా బాబులను నిజామాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కె.జి. నందగోపాల్ ని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిపిఈఓ కె.జి. నందగోపాల్ చేతుల మీదుగా, నిజామాబాద్ కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది ఆధ్వర్యంలో టిఎన్ జిఓ ఎక్సైజ్ సెంట్రల్ ఫోరమ్ ఉపాధ్యక్షులు కార్యాలయ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్ నాయకత్వంలో నూతన కార్యవర్గానికి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ కోశాధికారి భాస్కర్ రావు, డిటిఎఫ్ నిజామాబాద్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ విలాస్ కుమార్ , జిల్లా ఎక్సైజ్ కార్యాలయ ఎఓ నర్సయ్య , సీనియర్ అసిస్టెంట్లు శ్రీధర్, శేఖర్ రాజ్, జూనియర్ అసిస్టెంట్లు నాగరాజు, రాజు, తాజుల్, స్రవంతి, సాయిబాబా; కార్యాలయ సిబ్బంది నయీమ్, ఇనాయతుల్లా, హెడ్ కానిస్టేబుల్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సులభతరంగా రక్తదాన సేవలు

### యాప్‌లో రిజిస్టర్ అయిన వారికి ఎక్కడినుండి అయినా రక్తదాన సరఫరా




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : రక్తం కావాలంటే ఇక వాట్సాప్‌లో వెతకాల్సిన అవసరం లేకుండా సులభతరంగా బాధితులకు రక్తదాన సేవలను అందిస్తున్నట్లు వైద్యో యాప్ నిర్వాహకులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ మిను స్పందన,గుండె శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కార్తీక్ వల్లల మాట్లాడుతూ యాక్సిడెంట్, ఆపరేషన్ లేదా ప్రసవ సమయంలో అత్యవసరంగా రక్తం అవసరమైనప్పుడు డోనర్ కోసం సోషల్ మీడియాలో వెతకడం చాలా కష్టంగా ఉంటుందని ముఖ్యంగా అరుదైన బ్లడ్ గ్రూపులకు ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా వైద్యో యాప్ లో "బ్లడ్ కనెక్ట్ " సేవను ప్రారంభించారు. పేషెంట్ యాప్‌లో బ్లడ్ గ్రూప్, అవసరమైన యూనిట్లతో బ్లడ్ రిక్వెస్ట్ అని పెట్టగానే, అదే బ్లడ్ గ్రూప్‌కు చెందిన రిజిస్టర్ అయిన డోనర్లకు సమాచారం వెళ్తుందన్నారు. స్పందించిన డోనర్ వివరాలను పేషెంట్‌కు అందిస్తామ న్నారు.బ్లడ్ కనెక్ట్ పేషెంట్లకు పూర్తిగా ఉచితంగా ఒక సామాజిక సేవగా అందిస్తున్నామన్నారు.వైద్యో లో డాక్టర్ అపాయింట్‌మెంట్స్, డాక్టర్ సెర్చ్‌తో పాటు హోమ్ హెల్త్‌కేర్, ఫిజియోథెరపీ, నర్సింగ్ సేవలు కూడా అందుబాటు లో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో ఆపరేషన్స్ మేనేజర్ డాక్టర్ . మోనిష్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ వంశీ సల్ల లు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై సతీష్



కమ్మర్ పల్లి, బతుకమ్మ :ఆన్ లైన్ లో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండలని కమ్మర్ పల్లి ఎస్సై సతీష్ సూచించారు. మంగళవారం మండలంలోని మారుతి నగర్, హాసకొత్తూరు గ్రామాల్లో సైబర్ నేరాలు, గంజాయి, మత్తు మందుల వాడకం పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీ (ర్యూ), బ్యాంక్ వివరాలు తెలపవద్దన్నారు. ఏవైనా సైబర్ మోసాలు జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు, షఎఎవతీషెతీఱఎవ.స్త్రశీజ.ఱఅ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం జీవితాలను నాశనం చేస్తుందని, యువత వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మినా లేదా విక్రయించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. రహదారి భద్రత సిసి కెమెరాలు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా కోసం ఏర్పాటు చేసుకోవాలని, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు . ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు ప్రవీణ్, గంగాధర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : సీపీఎం సీనియర్ నాయకుడు ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షుడు రైతు పక్షపాతి కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి ఆదర్శ కమ్యూనిస్టు నేత అని ఆయన ఆశయ సాధనకు పార్టీ కార్యకర్తలు, రైతులు, కార్మికులు కృషి చేయాలని సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ పిలుపునిచ్చారు. మంగళవారం రుద్రూర్ మండల కేంద్రంలో ఆయన మృతికి సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నన్నేసాబ్ మాట్లాడుతూ.. సారంపల్లి మల్లారెడ్డి మృతి కార్మిక, కర్షక పోరాటాలకు తీరని లోటు అని అయన పేర్కొన్నారు. రోజుకో పార్టీ గంటకో జెండా మార్చే ఈ రోజుల్లో నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కష్టజీవుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. కమ్యూనిస్టులు బతికినంత కాలం ప్రజల కోసమే బతుకుతారని నిరూపించిన గొప్ప నేతను కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ సంతాప సభలో మండల నాయకులు లక్ష్మణ్, భీమయ్య, బాలమణి, పంచశీల, నర్సింలు, పూజ, ఆరీఫా తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదులను నిర్మించాలని అందోళన

### ఎస్ ఎఫ్ ఐ, ఎఐఎస్ ఏ ఆధ్వర్యంలోజూనియర్ కళాశాలలో నిరసన

కామారెడ్డి టౌన్, బతుకమ్మ:కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అదనపు గదులు నిర్మించాలని కళాశాల సమస్యలు పరిష్కరించాలని ఎస్ ఎఫ్ ఐ, ఎఐఎస్ ఏ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో 8 కోర్సులలో 1000 పైగా విద్యాంర్థులు చదువుతున్నారు. కానీ విద్యార్థులకు అనుగుణ ంగా ఉండాల్సిన గదులు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చెట్ల కింద క్లాస్ రూమ్ బయట కూర్చుని చదువుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఒక్కొక్క తరగతి గదిలో రెండు మూడు కోర్సులు విద్యార్థులు కూర్చోవడం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. సరైన టాయిలెట్లు,బాత్రూంలు డెస్కులు లేవు అన్నారు. ప్రహరీ గోడ లేకపోవడంతో పాములు ఇతర క్రిమి కీటకాలు రావడం జరుగుతుంది.స్థానిక ఎమ్మెల్యే ఎలక్షన్ లో గెలిస్తే ప్రతి మండలానికి ఒక్క మెడల్ పాఠశాలను నిర్మిస్తానని చెప్పారు. కానీ మెడల్ పాటశాల దేవుడేరుగు జిల్లా కేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాలకు వెళ్లి వారి సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదు అన్నారు. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే స్పందించి విద్యార్థులకు అనుగుణంగా వెంటనే నూతన గదులను నిర్మాణం చేపట్టాలన్నారు.ప్రహరీ గోడను నిర్మించాలన్నారు. కళాశాల అభివృద్ధి కోసం అదనంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో




విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ముదం అరుణ్ కుమార్, ఎఐఎస్ ఏ జిల్లా కన్వీనర్ జీవి యం విటల్ ,జిల్లా నాయకులు బుల్లెట్, ఆర్బాస్, మణికంఠ,సాయినాథ్, అనిల్, రాజు, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## 27న తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో మహా ధర్నా

### ఉద్యోగ జేఏసి చైర్మెన్ సుమన్ కుమార్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసి ఇచ్చిన పిలుపు మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో ఉద్యోగుల జేఏసి మహదర్నా ఈ నెల 27న జరుగుతుందని దానిని విజయవంతం చేయాలని జిల్లా ఉద్యోగ జేఏసి చైర్మెన్ సుమన్ కుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం టిఎన్ జిఓ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో సుమన్ కుమార్ మాట్లాడుతూ 6 పెండింగ్ డిఎ ల విడుదల , 2 వ పిఆర్ సి అమలు, ఉద్యోగులకు రావాలసిన పెండింగ్ బిల్లులు ప్రతినెల 2000 కోట్లు చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానం ను అమలు చేయాలని, ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకం(ఎన్ఈహెచ్ఎస్) విధివిధానాలు అమలు చేసి తక్షణమే ఆరోగ్య సేవలు ప్రారంభించాలని ఇతర 64 అంశాలతో కూడిన ఉద్యోగుల డిమాండ్లను త్వరితగతిన పరిష్కరించేందుకు నిర్వహించబోతున్న మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు, అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరూ ఉద్యమ స్ఫూర్తితో విధిగా హాజరై, మన హక్కుల సాధనకై విచ్చేసి, మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### ఆల్ ది బెస్ట్ అకాడమీ ఆధ్వర్యంలో
### ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని అక్షరబ్రహ్మ పురస్కరాలు -2026కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అకాడమీ అధ్యక్షులు డా.ఇ.ఎస్.ఎస్.నారాయణ మాష్టార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, విద్యా సంస్థల కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకుల దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. విద్యార్థిని, విద్యార్థులను విద్యా, విజ్ఞానం బోధనతో పాటు సాహిత్య, సాంస్కృతిక, కళా, క్రీడా రంగాలలో అత్యుత్తమ క్రమశిక్షణతో ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న అధ్యాయపకులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల ప్రతిభను, విద్యా సేవా నిరతిని గుర్తించి వారి ప్రతిభను , విద్యస వతను సత్కరించాలనే ఉద్దేశ్యంతో సెప్టెంబర్ టీచర్స్ డే పురస్కరించుకుని సెప్టెంబర్ 6న ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమి హైదరాబాద్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి, ఉపాధ్యాయ రత్న రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల 2026 ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. విద్యాబోధనతో పాటు, కల్చరల్ , స్పోర్ట్స్, ఆర్ట్స్, యోగా టీచర్స్ వారి విద్యా అర్హతల, బోధన, శిక్షణ అనుభవాల పూర్తి వివరాల సర్టిఫికెట్లు, పత్రికల క్లిప్పింగ్ ఫోటోలను దరఖాస్తుకు జత చేసి 28.08.2026లోపు ఆల్ ది బెస్ట్ అకాడమీ డోర్.నం.1-20-164 ,గోకుల్ నగర్, వెంకటాపురం, పోస్టు తిరుమలగిరి, సికింద్రాబాద్ -15కు పోస్టు చేయాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్.9652347207కు సంప్రదించాలన్నారు.

### కర్ణాటక మంత్రులను సన్మానించిన
### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి, బతుకమ్మ:కర్ణాటక రాష్ట్ర కేబినెట్ మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన రిజ్వాన్ అర్షద్ , డా. అజయ్ ధరం సింగ్ లను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి బెంగళూరులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. రిజ్వాన్ అర్షద్ శివాజీనగర్ శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొనసాగుతూ, కర్ణాటక రాష్ట్ర కేబినెట్ మంత్రిగా ఆహార, పౌర సరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. డా. అజయ్ ధరం సింగ్ జేవర్గి శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొనసాగుతూ, కర్ణాటక రాష్ట్ర కేబినెట్ మంత్రిగా పెద్ద , మధ్య తరహా నీటిపారుదల, చిన్న నీటిపారుదల, విజ్ఞాన శాస్త్రం ఒ సాంకేతిక శాఖల బాధ్యతలు నిర్వహిస్తున్నారు.





## మొక్కలను నాటి సంరక్షించడమే ప్రభుత్వ లక్ష్యం

### బిహన్సన్ పల్లిలో ఘనంగా వన మహోత్సవం

ఇందల్వాయి ఆగస్టు 25 బతుకమ్మ :రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి వన మహోత్సవాన్ని ప్రతి ఒక్కరు దిగ్విజయం చేయాలని ఇందల్వాయి రేంజ్ అధికారి రవి మోహన్ బట్ వెల్లడించారు, ఈ మేరకు మంగళవారం ఇందల్వాయి మండలంలోని హంసన్ పల్లి గ్రామం లోని కంపార్ట్మెంట్ నెంబర్ 416లో వన మహో త్స వాన్ని ఘనంగా నిర్వహించారు, రాష్ట్రంలో రైతులు సుఖంగా ఉండాలంటే అడవులు పచ్చగా ఉంటేనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఇందల్వాయి రేంజ్ అధికారి రవి మోహన్ బట్ వెల్లడించారు, అడవులు పచ్చగా ఉంటేనే పంటలు సమృద్ధిగా పండే అవకాశం ఉందని అందుకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం మొక్కలను నాటే కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ట త్మకంగా తీసుకుందని గుర్తు చేశారు, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడమే ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలన్నారు, ఈ కార్యక్రమంలో రాముడు సర్పంచ్ రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ రాజేశ్వర్, విడిసి చైర్మన్ నాగుల భూమయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వోత్తమ్, బీట్ అధికారులు రాకేష్, తదితరులు పాల్గొన్నారు










## భార్య సర్పంచ్..భర్త పెత్తనం..

### బిప్రజా ప్రతినిధుల అధికారాలను దుర్వినియోగం చేస్తున్న భర్తలు బిపట్టించుకోని అధికారులు

ఇందల్వాయి ఆగస్టు 25 బతుకమ్మ జిల్లా వ్యాప్తంగా మహిళా మణులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన ప్రతి చోట భార్య నామమాత్రంగానే ఉంటూ భర్త పూర్తి అధికారం ను చలాయిస్తున్నారని ఈ సంఘటనలతో తేటతెల్లం అయ్యిందని పలువురు చర్చించుకుంటున్నారు, ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మఠముల సుజాత ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో భారీ మెజార్టీతో విజయం సాధించారు ఇది ఇలా ఉండగా కేవలం సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఆమె భర్త మఠముల శేఖర్ సుజాత సంతకాలకు మాత్రమే పనికి వచ్చే విధంగా ఆమె అధికారాలను సర్పంచ్ భర్త శేఖర్ దుర్వినియోగం చేస్తున్నారని సోమవారం అదే గ్రామానికి చెందిన వార్డు సభ్యులు మఠముల నాగేష్ డి ఎల్ పి ఓ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు, ఇది ఇలా ఉండగా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన మహిళల స్థానంలో వారి వారి భర్తలు పెత్తనం చెరయిస్తూ మహిళల హక్కులను కాలవస్తున్నారని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు స్థానికులు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు, మహిళా ప్రజా ప్రతినిధులు కేవలం గృహిణులుగా మాత్రమే కొనసాగుతున్నారని స్పష్టంగా కనిపిస్తుంది, ఎక్కడ చూసినా భర్తల పెత్తనం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది, ఎక్కడైనా మహిళల హక్కులను కాలా రాయాలనీ చూస్తే అక్కడ అనర్యుడుగా ప్రకటిస్తామని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసిన గ్రామీణ స్థాయిలో పట్టించుకున్న నాథుడు కరవ-య్యాడు, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైనటువంటి మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్రం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు









## హనుమాన్ ఆలయంలో బీజేపీ నాయకుల ప్రత్యేక పూజలు

భీమ్‌గల్, బతుకమ్మ :నిజామాబాద్ పార్లమెంట్ మెంబర్ ధర్మపురి అరవింద్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేపీ భీమ్‌గల్ మండల అధ్యక్షులు ఆరే రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం భీమ్‌గల్‌లోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీ ధర్మపురి అరవింద్ కు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను ప్రసాదించాలని కోరారు.ఈ సందర్భంగా బీజేపీ భీమ్‌గల్ మండల అధ్యక్షులు ఆరే రవీందర్ మాట్లాడుతూ.. ఎంపీ ధర్మపురి అరవింద్ గారు తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ఇప్పటివరకు 278 మంది చిన్నారులకు హృదయ సంబంధిత వైద్య సహాయం అందించి వారి ప్రాణాలను కాపాడిన ప్రాణదాతగా నిలిచారని కొనియాడారు.



బీజేపీ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా ఏ డీ ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్న గొప్ప నాయకుడని పేర్కొన్నారు.ప్రజా సేవే లక్ష్యంగా, కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎంపీ ధర్మపురి అరవింద్ కు భీమ్‌గల్ మండల బీజేపీ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు, మరింత ప్రజాసేవ చేసే శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ యోగేశ్వర నరసయ్య,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తోట గంగాధర్,యువ మోర్చా అధ్యక్షులు శెట్టి ప్రేమ్, మండల ప్రధాన కార్యదర్శి బిర్రు రామకృష్ణ,పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు నీలం గంగాధర్, దయ్యా ప్రవీణ్, కొండ గంగాధర్,బూత్ అధ్యక్షులు బాబురావు, బుదన్న, గంగాధర్,బావన్న,కళ్యేడ గిరిధర్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఎల్ నినో ప్రభావం తో వ్యవసాయసాగుకు అనుసరించాల్సిన నూతన విధానాలపై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ లో సిఎస్ సంజయ్ జాజు





హైదరబాద్, బతుకమ్మ: ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో పంట మార్పిడి విధానాలపై రైతులను మరింత చైతన్యపరిచి వ్యవసాయసాగుకు అనుసరించాల్సిన నూతన విధానాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. రాష్ట్రంలో నెలకొన్న సీజనల్ పరిస్థితులు, నీట్- పిజీ ప్రవేశ పరీక్ష నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ. జిల్లాల వారీగా సీజనల్ పరిస్థితులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై సీఎస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. అంచనా వేయబడుతున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రత్యామ్నాయ పంటల (కాంటింజెన్సీ క్రాప్) ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. పంటల వైవిధ్యీకరణ (క్రాప్ డైవర్సిఫికేషన్) అవసరాన్ని చెబుతూ, తక్కువ నీటి అవసరం ఉండే, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటలను సాగు చేసేలా రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. పంటల వైవిధ్యీకరణ వ్యూహంలో భాగంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులను సిఎస్ ఆదేశించారు.

నీట్ పిజీ ప్రవేశ పరీక్ష సజావుగా జరిగేలా చూడాలి..ఈ నెల 30 న జరగనున్న నీట్ పిజీ ప్రవేశ పరీక్ష సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు జిల్లాల్లో చేపడుతున్న ఏర్పాట్లను సీఎస్ సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, విద్యుత్, తాగునీరు, రవాణా తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. హైదరాబాద్, మేడ్చల్ --మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 30 సెంటర్లలో ఈ పరీక్ష జరగనున్నందున కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు, నిరంతర విద్యుత్ సరఫరా, తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పరీక్షకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా జరిగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు ...

తెలంగాణ టూరిజం 2047 పాలసీలో భాగంగా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి, దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని సీఎస్ సూచించారు. ప్రతి జిల్లాలో ఉన్న ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను గుర్తించి, అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, పరిశుభ్రత, సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్లకు సూచించారు. జిల్లాల ప్రత్యేకతలు, చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కి 27 స్పెషల్ టూరిజం ప్రదేశాలు(ఎస్ టిఎ)లను గుర్తించిందని, ఆ ప్రదేశాలను మరింత అభివృద్ధి చేసి టూరిజం సెక్టార్ ను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని సిఎస్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ సిఎస్(టూరిజం) వాణిప్రసాద్, వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా చొంగ్తూ, వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పోలీస్ శాఖ డిజి మహేశ్ భగవత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# అధికారిక విధులలో "పిండికొద్ది రొట్టెలాగ" ఒదిగి పోవాలి..

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారత లక్ష్మీ -సీనియర్ సివిల్ జడ్జి సాయి సుధ కు "బార్ "ఘనవీడ్కోలు








నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :నిజామాబాద్ సినీయర్ సివిల్ జడ్జి సాయి సుధ బదిలీపై వెళుతున్న నేపథ్యంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ జిల్లాకోర్టు సముదాయంలోని బార్ సమావేశపు హాల్ లో వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసి ఆమెకు శాలువా మెమెంటోతో అందజేసి ఘనంగా వీడ్కోలు పలికింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవిస్ భారత లక్ష్మీ ప్రసంగిస్తూ సాయి సుధ ఎవరికి ఇబ్బందులు కలిగించకుండా తాను ఇబ్బందికి గురి కాకుండా తన విధులను స్మార్ట్ గా నిర్వహించుకుంటూ పోయారని అన్నారు.హైదరాబాద్ కు బదిలీ అయిన నిజామాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు గుర్తుంచుకునే విదంగా విధులు నిర్వహించారని పేర్కొన్నారు.న్యాయమూర్తులుగా న్యాయస్తానాలలో ఉన్న వనరులను ఊయోగించుకుని "పిండికొద్ది రొట్టెలాగ " న్యాయస్తానాలలో విధులను కొనసాగించుకో వాలని ఆమె అన్నారు.న్యాయవాదులు అందించిన ఆత్మీయతానురాగాల మూటలు వెలలేనివని జిల్లాజడ్జి భారత లక్ష్మీ తెలిపారు. బార్ అధ్యక్షుడు నీలకంఠ రావు మాట్లాడుతూ న్యాయ వివాదాల పరిష్కారంలో సాయి సుధ తనవంతు కృషి చేశారని అన్నారు.అధికారిక విధులలో భాగంగా వచ్చిన న్యాయమూర్తులను కుటుంబ సభ్యుల మాదిరిగానే చూశామని అన్నారు. బదిలీపై వెళుతున్న సీనియర్ సివిల్ జడ్జి సాయి సుధ మాట్లాడుతూ తాను విధులు నిర్వహించిన కాలంలో ఆదరాభిమానాలు చూపించి సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరింపజేయడంలో న్యాయవాదుల సహకారం మరువలేనిదని అన్నారు. ఎక్కడ విధులు నిర్వహిస్తున్న నిజామా బాద్ బార్ అసోసియేషన్ కు ప్రత్యేక స్తానం ఉంటుందని ఆమె తెలిపారు.కార్యక్రమా నికి వ్యాఖ్యాతగా బార్ ప్రధాన కార్యదర్శి నల్ల సుభాష్ రెడ్డి వ్యవహారించారు. కార్యక్రమంలో అదనపు జిల్లాజడ్జిలు హరీష, దుర్గా ప్రసాద్, జూనియర్ సివిల్ జడ్జిలు చైతన్య, హరి కుమార్, బార్ కార్యవర్గ సభ్యులు జాన్సీ రాణి, మానస, సీనియర్ న్యాయవాదులు ఎర్రం గణపతి,కృపాకర్ రెడ్డి, తుల గంగాధర్, జక్కుల వెంకటేశ్వర్, ప్రభుత్వ ప్లీడర్ ఆమీదాల సుదర్శన్,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాలకి రాఖీలు కట్టిన ఆర్పిలు





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాలకు మంగళవారం ఆయన నివాసంలో నిజామాబాద్ అర్బన్ మెప్మా ఆర్ పిల అధ్యక్షురాలు స్వర్ణలత, ఆర్ పిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముందస్తుగా గణేష్ బిగాలకి రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సోదర, సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరీమణులంద రీని కలవడం సంతోషంగా ఉందని బిగాల గణేష్ అన్నారు

## మంచిప్ప రిజర్వ్ ఫారెస్ట్ లో వన మహోత్సవం



నిజామాబాద్ రూరల్, బతుకమ్మ: వనమహోత్సవం సందర్భంగా నిజామాజాద్ అటవీ శాఖ అధ్వర్యంలో నిజామాబాద్ నార్త్ రెంజ్ పరిధిలోని మంచిప్ప రిజర్వ్ ఫారెస్ట్ లోని కంపార్ట్మెంట్ నం. 180, మల్లారం బిట్, మల్లారం సెక్షన్ పరిధిలో మొక్కల నాటారు. మంగళవారం డివిజనల్ ఫారెస్ట్ అఫీసర్ ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, ఫారెస్ట్ డివిజనల్ అఫీసర్ సుధాకర్ అదేశాల మేరకు నార్త్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సంజయ్ గౌడ్ ల పర్యవేక్షణలో మొక్కలను నాటారు. మల్లారం జిల్లా పరిషత్ హై స్కూల్ , సెయింట్ జేవియర్ స్కూల్( నిజామాబాద్) విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. హరితవనం పెంపొందించడం, అడవుల పరిరక్షణ, పర్యావరణ పరిరిక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ముఖ్యంగా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత కల్పించినట్లు ఆటవి అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది , మాల్కాపూర్, మల్లారం, గాంధీనగర్, ధర్మారం ,చక్రధర్ నగర్ గ్రామాల సర్పంచ్ లు పాల్గోన్నారు.



## ఘనంగా డాక్టర్ అన్న బాహు సాఠ్ జయంతి వేడుకలు





జుక్కల్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం చిన్న తడ్గుర్ గ్రామంలో సాహిత్య రత్నా లోక్ షహీర్ డాక్టర్ అన్న బాహు సాఠ్ 106వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న బహు సాఠ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళలర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రూసేగం భూమయ్య మాట్లాడుతూ డాక్టర్ అన్న బాహు సాఠ్ సామాజిక సమన్వత్వం దళితుల హక్కుల కార్మికులు సంక్షేమ కోసం జీవితాంతం పోరాడి మహానుభావుని కొనియాడారు. ఆయన రచనలు, పాటలు, ప్రజా చైతన్య కార్యక్రమంలో సమాజంలో నగవారిన వర్గాలకు స్ఫూర్తినిశారు. ఈ కార్యక్రమంలో మచిందర్ గవాలి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు విజయ్, సర్పంచ్ తూకారం, అన్న బహుసాఠ్ గ్రామ అధ్యక్షులు సూర్యవంశి ప్రేమ్, గ్రామ సర్పంచ్ ప్రకాష్, బీఆర్ఎస్ నాయకులు ఉత్తం, మాజీ సర్పంచ్ పాండురంగపటేల్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.